# హెచ్చరిక



మధుబాబు

## మధుబాబు

# హెచ్చరిక

Ph : 2438659
సత్యవాణి పబ్లికేషన్స్
మాచవరం, విజయవాడ - 520 004

# HETCHARIKA

(Direct Novel)

By

**MADHU BAABU**

Published by :

**SATYAVANI PUBLICATIONS**

Machavaram, Vijayawada - 520 004

Phone : 0866 - 2438659

Edition :

**2012**

Price :

**Rs. 70-00**

Cover Design :

**DURGARAO**

Printers :

**SRI CHAITANYA OFFSET PRINTERS**

Vijayawada - 2

# హెచ్చరిక

ఒక కిలోమీటరు దూరంలో వున్న టార్గెట్‌నయినా సరే చిటికెలో చిన్నాభిన్నం చేయగల సూపర్ షాట్ రైఫిల్‌ని గట్టిగా పట్టుకుని, కనులు చిట్లించి చూశాడు శ్యామ్‌సుందర్.

ఎత్తుగా వత్తుగా పెరిగివున్న ఒక పెద్ద అడవి వృక్షం కొమ్మల్లో కూర్చుని వున్నాడతను. అక్కడికి పాతిక అడుగుల దూరంలో నిలబడి వున్నది అతను బలవంతంగా లాక్కు వచ్చిన మేకపిల్ల.

వెనుక కట్టివున్న నైలాన్ తాటిని తెంపుకుని, వచ్చిన దారినే వెనక్కి పారిపోవడానికి శక్తివంచన లేకుండా ప్రయత్నాలు చేస్తోంది అది. చెవులు చిల్లులు పడిపోయేటట్లు అరుస్తోంది.

'మేకపిల్లలంటే మహా ఇష్టం బెంగాల్ టైగర్స్‌కి... నాలుగు కిలోమీటర్ల దూరంలో వున్నా సరే క్షణంలో పసికట్టేస్తాయి.

శ్యామ్‌సుందర్ కూర్చుని వున్న కొమ్మకు రెండు అడుగుల దూరంలో వున్న ఇంకో బలమైన కొమ్మను కౌగిలించుకుని వున్న పట్వారీ లోగొంతుకతో అన్నాడు.

ఏభై రెండు సంవత్సరాల వయసుంటుంది అతనికి... బెంగాల్ రాష్ట్రం రిజర్వ్ ఫారెస్ట్‌లో గార్డుగా పనిచేస్తున్నాడు. డైనమిక్ సెక్యూరిటీ సర్వీసెస్ స్టార్ట్ చేసిన వాత్సవ, శ్యామ్‌సుందర్‌లకు చాలా బాగా కావల్సిన మనిషి.

కలకత్తా నగర శివార్లలో వున్న ఒక జౌళి ఫాక్టరీ మేనేజ్‌మెంట్ ఆహ్వానం మీద అక్కడి సెక్యూరిటీ ఏర్పాట్లు చూసి, సరయిన సలహాలు ఇవ్వడానికి వచ్చాడు శ్యామ్‌సుందర్. పని పూర్తి అయిపోగానే పట్వారీని కలుసుకున్నాడు.

రెండు రోజులు సరదాగా కాలక్షేపం చేసి మెల్లిగా హెడ్‌క్వార్టర్స్‌కి వెళ్ళిపోవచ్చుని అతని ఆలోచన.

ఒకరోజు గడిచిపోయిన తర్వాత, ఉన్నట్లుండి పట్వారీకి తెలిసింది రిజర్వ్ ఫారెస్ట్‌లో అడుగుపెట్టిన ఒక బెంగాల్ టైగర్ గురించి.

బంగ్లాదేశ్‌లో అంతకుముందు నాలుగురోజుల క్రితం కురిసిన వర్షాల మూలకంగా వాగులు వంకలు ఉరుకులు పరుగులు పెడుతూ వుండటంవల్ల, అక్కడి అడవుల్లో నుంచి పారిపోయి వచ్చిందా క్రూరమృగం. వస్తూనే గ్రామాల మీద పడి మారణహోమాన్ని సృష్టించటం ప్రారంభించింది.

ప్రాణాలతో పట్టుకుని ఏదైనా జంతు ప్రదర్శనశాలకు పంపించాలని అనుకున్నారు మొదట బెంగాల్ రాష్ట్రపు అటవీశాఖ అధికారులు. ఆ ప్రయత్నాలు విఫలం కావటంతో తమ రేంజర్లకి, ఫారెస్ట్ గార్డులకు అర్జంట్ మెస్సేజిలు పంపించారు... దాన్ని హతమార్చి అవతల పారేయమని.

వంటరిగా బయలుదేరుతున్న పట్వారీకి తోడుగా ఒక మేకపిల్లను పట్టుకుని అడవిలో అడుగుపెట్టాడు శ్యామ్‌సుందర్. దట్టమైన రెల్లుదుబ్బుల మధ్య అగుపించిన ఒక నీటిగుంట దగ్గిర ఆ మూగజీవాన్ని నిలబెట్టి చెట్టు మీదికి చేరుకున్నాడు.

నడినెత్తిమీద వున్న సూర్యుడు పడమటి దిశకు మరలిన తర్వాత కూడా ఆ క్రూరమృగపు జాడలు అగుపించకపోవడంతో విసుగు వచ్చేసింది అతనికి.

“మనిషిని మించిన తెలివితేటలున్న మృగంట ఇది... ఏమాత్రం అజాగ్రత్తగా వున్నా ప్రాణాలు పోగొట్టుకోవటం తప్పనిసరి అని మా అధికారులు హెచ్చరిస్తున్నారు” అతని అనీజీనెస్‌ని గమనించి లోగొంతుకతో హెచ్చరించాడు పట్వారీ.

చేతిలో వున్న రైఫిల్‌ని చెట్టుకొమ్మమీద కనిపించిన ఒక చీలికలో ఇరికించి టార్జన్ మాదిరి మరో పది అడుగులు పైకి పోయాడు శ్యామ్‌సుందర్.

ఆ ప్రదేశంలో అడుగుపెట్టిన క్షణంనుంచీ అదేపనిగా అరిచి గోల చేస్తోంది తాను తీసుకువచ్చిన మేకపిల్ల... తమకు కావాల్సిన క్రూరమృగం గనుక ఆ చుట్టుపట్ల వుండి వుంటే, ఆ అరుపులు ప్రారంభం అయిన నాలుగో క్షణంలోనే అక్కడికి వచ్చేసి వుండాలి...

ఆరుగంటలు గడిచిపోయినా అది అక్కడ ప్రత్యక్షం కాలేదంటే, అది ఆ పరిసర ప్రాంతాల్లో సంచరించటంలేదనే అర్థం.

పాంటుజేబులో వున్న సిగరెట్ పాకెట్‌ని తీసి సిగరెట్ వెలిగించు కోవాలనే కోరిక బలవంతంగా దిగమ్రింగుకుంటూ... చిటారుకొమ్మలకు చేరుకుని చుట్టూ చూసాడు శ్యామ్‌సుందర్.

మరో గంటలో చీకట్లు ఆ అడవిని చుట్టుముట్టేస్తాయి. చీకటిపడిన తర్వాత తాము చేయగలిగింది ఏమీలేదు కాబట్టి, కాస్తంత వెలుగు వుండగానే మేకపిల్లను భుజాలమీద వేసుకుని వెనుతిరగటం చాలా మంచిది.

పడమటి దిక్కులోకి పడిపోతున్న సూర్యుడి బంగారు కిరణాలు పడి, విచిత్రమైన అందాలను వెలువరిస్తున్న చెట్లను, పుట్టలను, ముళ్ళపొదలను పరిశీలనగా చూస్తూ అనుకున్నాడతను.

రెండు నిముషాలపాటు అలాగే చూసి క్రింది కొమ్మమీదికి దిగి పోబోతుండగా, అగుపించింది అతనికి ఒక దృశ్యం.

బంగ్లాదేశ్‌లో నుంచి బెంగాల్ రాష్ట్రంలోకి పారిపోయి వచ్చిన పెద్ద పులిని గురించి తమకు కూడా తెలిసింది కాబోలు... పొడుగాటి రైఫిల్స్‌ని పట్టుకుని ఆ అడవిలోకి వచ్చారు నలుగురు ఆగంతకులు.

సరయిన ప్రదేశాన్ని సెలక్ట్ చేసుకుని... ఆయుధాలతో సిద్ధంగా కూర్చో వటం లేదు వాళ్ళు... అరివీరభయంకరుల మాదిరి, తమకు ఎదురయిన పొదల్ని, గుట్టల్ని గాలిస్తూ ముందుకు వస్తున్నారు.

"వీళ్ళు వేటగాళ్ళు కాదు... వీళ్ళు వెతుకుతున్నది పెద్దపులి కోసం కాదు..." ఉన్నట్టుండి పట్వారీ కంఠం తన చెవిలో గుసగుసలాడేసరికి, ఉలిక్కి పడ్డాడు శ్యామ్‌సుందర్.

కీసర బాసరగా అరుస్తున్న మేకపిల్లను వంటరిగా వదిలేసి, తామిద్దరూ దిక్కులు చూసే కార్యక్రమాన్ని పెట్టుకోవటం నచ్చలేదతనికి.

"వాళ్ళు వేటగాళ్ళయినా కాకపోయినా తమకు అవసరం లేదు... వాళ్ళు చేస్తున్న సందడి ఆ క్రూరమృగాన్ని తప్పకుండా డైవర్ట్ చేసేస్తుంది... వెళ్ళిపోదాం మై ఫ్రెండ్... ఇవాల్టి వేటను ముగించుకుని వెనక్కి వెళ్ళిపోదాం" అంటూ క్రింది కొమ్మమీదికి కాలు జాపాడు.

అతని మాటలు తనకు నచ్చినట్లు తల వూపుతూ ఉడుత మాదిరి క్రిందికి జారాడు పట్వారీ. ఒక కొమ్మకు వ్రేలాడదీసిన తన రైఫిల్‌ని భుజానికి తగిలించుకుని నేలమీదికి దుమికాడు.

తన రైఫిల్‌ని భద్రపరిచిన చీలిక దగ్గిరికి వచ్చేసాడు శ్యామ్‌సుందర్. దాన్ని చేతిలోకి తీసుకోబోతుండగా, ఆ చెట్టుకు పదిగజాల దూరంలో వున్న రెల్లుపొద మీదికి ప్రసరించింది అతని దృష్టి.

ప్రసరించిన మరుక్షణం... కరెంట్ షాక్ కొట్టినట్లు జలదరించింది అతని శరీరం. మండుటెండలో నిలబడినట్లు చెమటలతో నిండిపోయింది ముఖం.

"గెట్ బేక్ పట్వారీ... గెట్ బేక్... చెట్టు మీదికి వచ్చెయ్..." ఖంగు మంటున్న కంఠంతో బిగ్గరగా అరుస్తూ, రైఫిల్‌ని చేతుల్లోకి తీసుకో బోయాడు.

అరుపు అతని నోటినుండి పూర్తిగా వెలువడక ముందే, రెల్లుదుబ్బుల మధ్యలో నుంచి ఆరు అడుగుల ఎత్తుకు ఎగిరింది... అంతవరకూ ఎంతో ఓపికగా వెయిట్ చేస్తున్న బెంగాల్ టైగర్.

పసుపు పచ్చటి శరీరం మీద నలుపురంగు చారలతో, తాచుపాము వంటి పొడవైన తోకతో నాలుగు అడుగుల ఎత్తున్నది అది... చిన్న చిన్న చురకత్తుల వంటి కోరలు బయటికి కనిపించేలా నోటిని తెరిచి, పట్వారీ మీదికి లంఘించింది.

శ్యామ్‌సుందర్ చేసిన హెచ్చరికను పూర్తిగా ఆలకించి, ఇంకోసారి చెట్టు మీదికి చేరుకునే వ్యవధి పట్వారీకి లభించలేదు. అనుకోని విధంగా వచ్చిపడిన ఆ క్రూరమృగాన్ని చూసేసరికి అదిరిపోయాడతను... తన చేతుల్లో వున్న రైఫిల్‌ని పైకెత్తి ట్రిగ్గర్‌ని ప్రెస్ చేయాలనే మాటను కూడా మరిచిపోయి, శిలావిగ్రహంలా నిలబడిపోయాడు.

"గెట్ బేక్ మై ఫ్రెండ్... గెట్ బేక్..." అని గగ్గోలుగా అరుస్తూ... చీలికలో పెట్టిన రైఫిల్‌ని వేగంగా పైకి ఎత్తాడు శ్యామ్‌సుందర్.

ఆలస్యం చేస్తే పట్వారీ ప్రాణాలు అనంతవిశ్వంలో కలిసిపోతాయన్న భయం, తన చుట్టూ వున్న పరిసరాల్ని మరిచిపోయేటట్లు చేసింది. తన తలమీది

నుంచి ముందుకు వాలివున్న ఇంకో కొమ్మను గురించి ఆలోచించనీయకుండా అడ్డుపడింది.

ట్రిగ్గర్ రాడ్ మీద చేయివేసి భుజానికి ఆనించుకోబోతున్న రైఫిల్‌కి తగిలిందో చెట్టు కొమ్మ. కంటికి కనిపించని మనిషి ఎవరో పైనుంచి భుజం మీద బాదినట్లు అతని చేతుల్లో నుంచి ఎగిరి క్రిందపడిపోయిందా రైఫిల్.

జరిగిన పొరపాటును తలుచుకుని బాధపడే వ్యవధి అతనికి లభించలేదు. క్రిందికి దూకి ఆ రైఫిల్‌ని అందుకొనే అవకాశం అంతకన్నా లేదు.

అతను కూర్చున్న చెట్టుకు ఆరు అడుగుల దూరంలో నేలను తాకి, చెవులు చిల్లులు పడిపోయేటట్లు శబ్దం చేసింది పెద్దపులి... తోక మెలికేసి జారుతూ, నోటిని మరింత వెడల్పుగా తెరిచి పట్వారీ గుండెలమీదికి ఎగిరింది.

వింతైన కత్తులవంటి దాని పంజాలు తగిలిన మరుక్షణం, పట్వారీ పని అయిపోయినట్టే అని గ్రహించి, పెద్దపులికంటే బిగ్గరగా అరుస్తూ, క్రిందికి దూకాడు శ్యామ్‌సుందర్. ఇసుక మూట మాదిరి సరిగ్గా పెద్దపులి నడుము మీద పడ్డాడు.

ఎదురుచూడని విధంగా వచ్చి పడిన అతని బరువును భరించటం అసాధ్యమై గాలిలో వుండగానే ప్రక్కకు ఎగిరి, పట్వారీకి నాలుగు అడుగుల దూరంలో నేలను తాకింది పెద్దపులి.

దాని వెన్నుమీది నుంచి క్రిందికి దొర్లి, పాంటు బెల్టుకు వ్రేలాడుతున్న హంటింగ్ నైఫ్‌ని చేతుల్లోకి తీసుకున్నాడు శ్యామ్‌సుందర్.

“గెట్ బేక్... గెట్ బేక్...” అని పిచ్చిగా అరుస్తూ, రెండు అంగల్లో దాన్ని సమీపించి ముఖంమీద ఒక్క వేటు వేశాడు.

తనను చూసి దూరంగా పారిపోయే మానవుల్ని మాత్రమే చూసి వున్నదా క్రూరమృగం... తన ఎదుట నిలబడటమే కాకుండా, తనంతట తానుగా ఎదిరించేందుకు వచ్చే మనిషిని అంతవరకూ చూసి వుండలేదు.

కంటికి కనిపించని వేగంతో తన ముఖంమీదికి వచ్చిన హంటింగ్ నైఫ్‌ని తప్పించుకోవటానికి రెండు అడుగుల ఎత్తుకు ఎగిరి, ఇంకో ప్రక్కకు వెళ్ళిపోయిందది.

అలా వెళుతూ వున్న సమయంలోనే చెవులు చిల్లులుపడే శబ్దంతో నిప్పుల్ని వర్షించింది పట్వారీ చేతుల్లో వున్న రైఫిల్.

ఎందుకూ పనికిరాని ఒక చిన్న వేటకత్తితో శ్యామ్‌సుందర్ ఆ మృగాన్ని ఎదిరించే ప్రయత్నం చేయటాన్ని చూసేసరికి ఈ లోకంలోకి వచ్చేశాడతను. వచ్చిన వెంటనే తన రైఫిల్‌ని ఎత్తి ట్రిగ్గర్‌ని ప్రెస్ చేశాడు.

వేటకత్తిని తప్పించుకోవటం మీదే తన దృష్టిని కేంద్రీకరించి వుండటం వల్ల, కొత్తగా వచ్చిన ప్రమాదాన్నుంచి తనను తాను కాపాడుకోలేక పోయిందా పెద్దపులి. గుండెలు జలదరించేటట్లు శబ్దాలు చేస్తూ, ఎగిరి అల్లంత దూరంలో పడిపోయింది.

ఆర్డినరీ రైఫిల్ కాదు పట్వారీ ఉపయోగించిన తుపాకీ... రెండు బారెల్స్‌ని కలిగి వుండే ఖరీదయిన రవ్వలబారు రైఫిల్.

దూరంగా పడిపోయిన ఆ క్రూరమృగం తిరిగి పైకిలేచే ప్రయత్నం చేయకముందే ప్రయోగించాడతను రెండో బారెల్‌లో వున్న తూటాని.

నిప్పుల్ని వర్షిస్తూ దూసుకుపోయిందా తూటా... పెద్దపులి గుండెల మీద తగిలి కన్నుమూసి కన్ను తెరిచేటంతలో దాని ప్రాణాల్ని హరించివేసింది.

ఆఖరిసారిగా ఆకాశం బ్రద్దలైపోయేటట్లు గర్జించి, తలను వేలాడ వేస్తున్న ఆ భీకర మృగాన్ని చూస్తూ, నిలుచోవటానికి కూడా ఓపిక లేనట్లు చెట్టు మొదట్లో చతికిలబడ్డాడు శ్యామ్‌సుందర్.

ఆఖరి క్షణంలో తన అదటునుంచి పట్వారీ గనుక తేరుకొని వుండి వుండకపోతే ఏం జరిగేదో ఊహించుకునేసరికి దాహం వేస్తున్నట్లు ఎండుకు పోయింది అతని గొంతు.

కత్తి ఎగిరి అల్లంతదూరంలో పడిపోయేటట్లు పంజాతో కొట్టి వుండేది. పదునైన కోరలతో తన మెడను పట్టుకొని రెల్లు దుబ్బుల్లోకి లాక్కుపోయి వుండేది.

పని పూర్తి అవగానే వెనుతిరిగి వచ్చేస్తాడని ఎదురుచూస్తూ వుండే తన పార్టనర్ వాత్సవకు అతి నెమ్మదిగా అందేది అసలు వార్త.

రకరకాల ఆలోచనలతో రాతిబొమ్మ మాదిరి కూర్చుండిపోయిన శ్యామ్ సుందర్ ఎదుటికి వచ్చి, తన ఖాళీ రైఫిల్‌ని చెట్టుకు ఆనించాడు పట్వారీ. తానేం చేస్తున్నాడో అతనికి అర్థంకాక ముందే ముందుకు వంగి అతన్ని గాఢంగా కౌగిలించుకున్నాడు.

"ఏమిటిది మై ఫ్రండ్! ఏమిటి ఈ ఆవేశం?" ఆశ్చర్యంగా చూస్తూ అడిగాడు శ్యామ్‌సుందర్.

"ఎటువంటి ప్రమాదాన్నయినా ధైర్యంగా ఎదుర్కోగల నేర్పు, శక్తి నీకు వాత్సవకు వుందని నాకు తెలుసు... వట్టి చేతులతో పెద్దపులుల్ని ఎదిరించే మొనగాళ్ళని మాత్రం నాకు తెలియదు. మీ స్నేహితుడినని చెప్పుకోవటానికి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1317**

* * *

**Read other books of Mr. Madhubabu @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=20**